నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

బుధవారం 15 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 15, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES

'బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలిస్తే రైతుబంధు రూ. 16వేలు వస్తది.. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయమవుతది.. ఏది కావాలో మీరే తేల్చుకోవాలె.. పాలకుర్తి పోరాటాల పురిటి గడ్డ.. ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలె' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏసీ రూముల్లో ఉండే వాళ్లు కావాలా? ఎప్పుడూ ప్రజల కోసం ఎండలో ఉండే ఎర్రబెల్లి కావాలా నిర్ణయించుకోవాలని సూచించారు. మంచి ప్రభుత్వం వస్తేనే ఐదేండ్లు ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల గుణగణాలను చూసి, అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్ర చూసి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకోని కాంగ్రెస్ అభ్యర్థులు ఇప్పుడొచ్చి ఏదో చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, కరోనా కష్టకాలంలో పాలకుర్తి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

- మహబూబాబాద్, నవంబర్ 14(నమస్తే తెలంగాణ)




## ఎర్రబెల్లి గెలిస్తే

కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయం

# రైతుబంధు 16వేలు

- ఏది కావాలో మీరే తేల్చుకోండి..
- దయాకర్‌రావును చెక్‌డ్యాంల రావు అంటం
- పాలకుర్తి పోరాటాల పురిటి గడ్డ
- నేను చెప్పిన విషయాలపై చర్చ పెట్టాలె
- ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలె..
- పాలకుర్తి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

8

- మంత్రి దయాకర్‌రావు పిలుపుతో 'లక్ష'ణంగా తరలివచ్చిన సకల జనులు
- మద్దతుగా బారులు కట్టిన కుర్రకారు.. జాతరను తలపించిన సభా ప్రాంగణం
- సభ గ్రాండ్ సక్సెస్.. బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్

- మధ్య పేజీలో

సీఎం కేసీఆర్‌కు పాలకుర్తి ప్రజల బ్రహ్మరథం

# అధినేతకు జన హారతి

తొర్రూరులో పాలకుర్తి నియోజకవర్గ సభకు పోటెత్తిన గులాబీదండు




పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరులో మంగళవారం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసి పోరాటాల పురిటిగడ్డ పాలకుర్తి పులకించిపోయింది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టగా, మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపుతో పోటెత్తిన అభిమానులు, ప్రజలను చూసి బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండింది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ఈలలు, చప్పట్లతో సభికుల నుంచి మద్దతు వెల్లువెత్తింది. పాలకుర్తి నియోజకవర్గ దారులన్నీ గులాబీమయం కాగా, సభావేదికపై కళాకారుల ఆటపాటలు, ప్రదర్శనలు కట్టిపడేశాయి.

- తొర్రూరు, నవంబర్ 14



పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

# ఊసరవెల్లిలా పార్టీలు మారే వ్యక్తి కొమ్మూరి..



బచ్చన్నపేట మండలం పడమటికేశ్వాపూర్‌లో పల్లాకు హారతిపట్టి స్వాగతం పలుకుతున్న మహిళ, బీఆర్ఎస్ నాయకులు

- నాది ఏ ఊరు అని అడగడం సిగ్గుచేటు..
- నేను ఈ ప్రాంత వాసినే.. రైతుబిడ్డను..
- జనగామ, హనుమకొండ జిల్లాలు ఆంధ్రాలో ఉన్నాయా..?
- చేర్యాల ఒక్కటే తెలంగాణలో ఉందా చెప్పాలి
- దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడు..
- అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయాలి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

6

# రేవంత్‌రెడ్డి, ఇందిర తోడు దొంగలు

అవినీతి, భూదందాలతో వారిపై కేసులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

- ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

2